సూర్య 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 14, డిసెంబర్ 2024 పేజీలు - 8

# గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## అదనపు కలెక్టర్ పి.రాంబాబు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో గ్రూప్ 2 రీజినల్ కోఆర్డినేటర్ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశులతో కలిసి చీఫ్ సూపరింటిండెంట్‌లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 15, 16 తేదీలలో గ్రూప్ 2 పరీక్షలు రెండు రోజులపాటు జరగనున్నాయని పేర్కొన్నారు. సూర్యాపేట పట్టణంలో 30 సెంటర్లు ఏర్పాటు చేశామని అభ్యర్థులు గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. చీఫ్ సూపరింటిండెంట్‌ల పాత్ర కీలకమైనదని ఇన్విజిలెటర్లకు అవగాహన కల్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. గ్రూప్ 3 పరీక్షలను విజయవంతంగా పూర్తిచేశామని అదే స్ఫూర్తితో గ్రూప్ 2 పరీక్షను సైతం విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సూపరింటిండెంట్‌లు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ నెల 15, 16వ తేదీల్లో జరిగే గ్రూప్-2 రాత పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ జిల్లాలో గ్రూప్-2 పరీక్షలకు 29118 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని, ఇందుకుగాను నల్గొండలో 59, మిర్యాలగూడ పట్టణంలో 28, మొత్తం 87 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నల్గొండ నుండి 21,777 మంది అభ్యర్థులు, మిర్యాలగూడ నుండి 7941 మంది మొత్తం 29118 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమ్మిగూడవద్దు అని, పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమ వెంట పరీక్షా హాల్‌లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

# నేడే ఉచిత కంటి పరీక్ష

మెతె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్ష అనంతరం కాటారాక్ట్ ఆపరేషన్ అవసరమైన వారికి, ఉచితంగా ఆపరేషన్ సూర్యాపేటలోని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న కంటి ఆసుపత్రిలో చేయబడుతుంది. ఆపరేషన్ కి అవసరమైన పరీక్షలు కూడా ఉచితంగా చేయబడును కావున గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోడె వాసుదేవరావు కోరారు. ప్రజల ప్రాణాలను మంటగలిపి,పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎన్ఎంకె ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలి. కంపెనీకి ఇచ్చిన అనుమతులన్నింటినీ వెంటనే రద్దు చేయాలి.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

డంపింగ్ యార్డుల ద్వారా సాధ్యమైనంత ఎక్కువ వర్మి కంపోస్టు తయారీకి కెపుషి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకుగాను నూటికి నూరు శాతం తడి చెత్త, పొడి చెత్తలను సేకరించాలన్నారు. శుక్రవారం ఆమె నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని చందనపల్లిలో ఉన్న డంపింగ్ యార్డ్‌ను పరిశీలించారు. డంపింగ్ యార్డ్ వల్ల తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని, డంపింగ్ యార్డ్‌లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు వర్మి కంపోస్టు తయారుపై దృష్టి సారించాలని చెప్పారు. డంపింగ్ యార్డ్ ద్వారా చెత్త రీసైక్లింగ్, డిస్పోస్ చేయడంపై సూచనలు చేశారు. డంపింగ్ యార్డ్ పక్కనే ఉన్న స్థలంలో స్లాటర్ హౌస్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. స్లాటర్ హౌస్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరుగుతుందని మున్సిపల్ అధికారులకు ఆమె తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ శేషమ్మ గూడలో ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను సైతం తనిఖీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తహసిల్దార్ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హర్యానా గవర్నర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : హర్యానా రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు శ్రీమాన్ బండారు దత్తాత్రేయ దర్శించుకున్నారు. వారికి దేవాలయ అర్చక స్వాములు మేళ తాళ మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం దత్తాత్రేయ మాట్లాడుతూస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని శ్రీమాన్ మానేపల్లి రామారావు కుటుంబం ప్రాచీన సంస్కృతి వాంగ్మయం ఉట్టిపడేలా అద్భుతమైన శిల్పకళా నైపుణ్యంతో నిర్మించారని, ఈ దేవాలయం తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధికెక్కుతుందని తెలిపారు. దేవాఆలయ నిర్మాతలకు శుభాభినందనలు తెలియజేశారు. గవర్నర్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఎస్సీ సెల్ వేముల అశోక్, రత్నపురం బలరాం, యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ చందా మహేందర్ గుప్తా, రూరల్ మండల అధ్యక్షులు చీరుక సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగు వినోద్ కుమార్, మాటూరి అనిల్ స్థానిక బిజెపి కార్యకర్తలు శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు.

# పరీక్ష సెంటర్‌కు సకాలంలో చేరుకోవాలి : కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరెట్, మేజర్‌న్యూస్ : గ్రూప్ -2 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ తమ సెంటర్లను ఒక్క రోజు ముందుగా చూసుకోవాలని పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి అవుతున్నాయని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 6078 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు అవుతారని అన్నారు. గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన మొదటి పేపర్ ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష,మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు ఉంటుందని, అలాగే 16వ తేదీన పేపర్-3 ఉదయ10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -4 మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పరీక్ష జరగనుందని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ సూచనలు చేశారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షా రాసే అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన విధంగా పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ లేటెస్ట్ పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్‌తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్ష రాసే అభ్యర్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని తెలిపారు.



## మానవత్వం చాటుకున్న రావుల రమేష్



మునుగోడు.మేజర్ న్యూస్‌: మండలంలోని వెల్మకన్నె గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఏర్పుల రాములు అనారోగ్య సమస్యలతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఘట్టుప్పల మండల కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు రావుల రమేష్ శుక్రవారం పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ పభ్యుల ను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 5000 రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, వెల్మకనెన్న గ్రామశాఖ అధ్యక్షులు నూర్ మహ్మద్, టేకుమట్ల శ్రీరాములు, భీమనపల్లి పెంటయ్య, యాదగిరి రెడ్డి, భీమనపల్లి యాదయ్య, దిలీప్ కుమార్, షేక్ సైదులు భీమనపల్లి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు లేని నీరుపేదలకు ఇండ్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రేస్ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు



మునుగోడు.మేజర్ న్యూస్‌: ఇండ్లు లేని నీరుపేదలకు ఇండ్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యం అని మునుగోడు కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల గుర్తింపు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం గ్రామ పంచాయితీ కార్యదర్శి వెంకటేష్, నందిపాటి లింగయ్య, మునుకుట రాములు, శంకర్, శివ, పెంటయ్య పాల్గొన్నారు.

## జాతీయ లోక్‌ఆదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎస్ఐ లక్ష్మీనరసయ్య



పాలకవీడు,మేజర్‌న్యూస్‌: ఈ నెల 14వ తేదీన హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో జరగనున్న జాతీయ లోక్‌ఆదాలత్‌ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ లక్ష్మీనరసయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు లోక్‌ఆదాలత్ చక్కటి అవకాశమన్నారు. క్రిమినల్, సివిల్ కేసులను జాతీయ లోక్‌ఆదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని ప్రజలను కోరారు. రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు.

## బీజేపీ బూత్ ఎన్నికల్లో ఇంచార్జి రమణ ముదిరాజ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణంలోని 26వ వార్డులో బీజేపీ బూత్ కమిటీల ఎన్నికలు నిర్వహించిన ఎన్నికల ఇంచార్జ్ లోకనబోయిన రమణ ముదిరాజ్. 26వ కౌన్సిలర్‌గా బీజేపీ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థి మహేశ్వరి ఈశ్వర్ ఇంటి ప్రాంగణంలో 26వ వార్డు లోని మూడు బూత్‌లకి బూత్ కమిటీ ఎన్నికలు బీజేపీ పార్టీ నల్లగొండ పట్టణ డివిజన్ - 3 ఎన్నికల అధికారి లోకనబోయిన రమణ ముదిరాజ్ పర్యవేక్షణలో జరుగగా 63వ బూత్ అధ్యక్షునిగా గాదరి శ్రీకాంత్, 64వ బూత్ అధ్యక్షునిగా నారబోయిన సంజు, 65వ బూత్ అధ్యక్షునిగా దాసరి శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా లోకనబోయిన రమణ ముదిరాజ్ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ మిరియాల వెంకటేశం, ఎన్నికల అధికారి లోకనబోయిన రమణ ముదిరాజ్‌లు మాట్లాడుతూ ఈ మూడు బూతులకు అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాయకులు రాబోయే మున్సిపల్ ఎలక్షన్స్‌లో 26వ వార్డులో బిజెపి పార్టీ తరపున కౌన్సిలర్ గెలుపులో కీలక పాత్ర పోషించాలని వార్డులలో బిజెపి పార్టీ బలోపేతానికి విస్తృతంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ 6 పథకాల అమలులో ఘోరంగా విఫలమైనందున ఇవాళ ప్రజలందరూ కూడా బిజెపి వైపు చూస్తున్నారని ఈ మధ్య జరిగిన సర్వేలో బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా ముందంజలో ఉన్నందున స్థానిక ఎన్నికలలో ప్రజలు బిజెపి పార్టీ కౌన్సిలర్స్‌ను అత్యధిక సంఖ్యలో గెలిపించుకోవడం జరుగుతుందని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ పదవినీ బీజేపీ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శక్తి కేంద్రం ఇన్చార్జి దాసరి ఈశ్వర్, మహేశ్వరి, లకడాపురం వెంకటేశ్వర్లు, దాసరి యాదగిరి, 26వ వార్డు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమగ్ర శిశు ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలి : దేవేందర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 4వ రోజు నిరవధిక సమ్మె శిబిరానికి హాజరై మద్దతు ప్రకటించారులి. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష మన రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నదని ఇందులో పనిచేస్తున్న ఉద్యోగులను రోస్టర్, మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, మరియు రాత పరీక్ష ద్వారా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ చే ఇంటర్వ్యూలలో ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి వివిధ స్థాయిలలో విధులు నిర్వహిస్తున్నారు. గత 18 నుండి 20 సంవత్సరాలుగా సర్వ శిక్ష ఉద్యోగులు పాఠశాల విద్య అభివృద్ధి కోసం వారి నైపుణ్యాన్ని, కృషిని అందిస్తున్నారు. వీరిలో చాలామంది ఆర్థికంగా వెనుకబడిన పేద మధ్యతరగతి కుటుంబానికి చెందినవారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, పే స్కేల్ వర్తింపచేయాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం సర్వ శిక్ష ఉద్యోగుల ను వెంటనే రెగ్యులైజేషన్‌కు కావలసిన చర్యలను చేపట్టాలని అనేకమార్లు ముఖ్యమంత్రిని వివిధ రాష్ట్ర, జిల్లా అధికారులకు విన్నవించినప్పటికీ వారి నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో రాతపూర్వకంగా సమ్మె నోటీస్ ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించ లేదని అన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే సమ్మెలోకి వెళ్ళామని తక్షణం ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి సమస్య పరిష్కారానికి చొర చూపాలని ప్రభుత్వానికి కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు చెపుతున్న ప్పటికీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా శ్రమదోపిడికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టు వ్యవస్థ దోపిడి వ్యవస్థ అని కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అందులో పని చేస్తున్న వారందరిని పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రభుత్వం మీద ఎన్నో ఆశలతో కాంట్రాక్ట, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఓటు వేసి గెలిపించాలని ఆ నమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వమ్ము కాకుండా కాపాడుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్వ శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. ఈ సమ్మెలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మెలుగురి కృష్ణ, ప్రధాన కార్యదర్శి బొమ్మగాని రాజు, క్రాంతి లింగయ్య, వివిధ కేటగిరిల ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటుంది

### మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



కోదాడ, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మోతే మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని కలిగి ఉండటంతో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చందగా ఆయన పేరుతో ఉన్న బీమా సభ్యత్వం ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులకు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, నవిల రామ్ కోటీ, వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్లు గుండాల గంగులు, గాంధీ, నాయకులు సత్యనారాయణ రెడ్డి, కోటిలింగం, బాబు, రామకృష్ణ, శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

# సెల్ దొంగను పట్టుకున్న పోలీసులు

## హాలియా ఎస్ఐ సతీష్ రెడ్డి

## 40 వేల సెల్‌ను అప్పగించడం జరిగినది



హాలియా, మేజర్ న్యూస్ : నాగార్జున సాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీలో మూడు రోజులలో సెల్లు ఐడి పార్టీ సహాయంతో చాక చక్యంగా సెల్ దొంగను పట్టుకోవడం జరిగినది. వివరాల్లోకి వెళితే కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్‌గా పని చేస్తున్న గార్లపాటి ప్రభాకర్ కొత్తపల్లి గ్రామస్తుడు అతని వద్ద నుండి అందాల 40 వేల సెల్లు కొట్టివేయడం జరిగినది. అది తెలుసుకున్న టీచర్ పోలీసులకు కంప్లైంట్ చేయగా ఎస్ఐ సతీష్ రెడ్డి. ఐడి పార్టీ శ్రావణ్ కుమార్ శాఖ చక్యంగా సెల్లు దొంగను మూడు రోజులలో పట్టుకోవడం జరిగినది. ఇలాంటి కేసులలో హాలియా పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేసిన వాళ్లందరికీ చాక చక్యంగా దొంగలను పట్టుకోవడం జరుగుతున్నది. అందుకు హాలియా ప్రజలు పోలీసులని అభినందిస్తున్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా



మెతె, మేజర్‌న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ భరోసా ఇచ్చారు. మోతే మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రోడ్డు ప్రమాదంలో మంద ఉపేందర్ మృతి చెందారు. బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ బాసటగా నిలిచింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ భార్య మంద ఉమారాణి, కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు మిక్కిలినేని సతీష్, నవిల రామ్ కోటీ, వెంకట్ రెడ్డి, కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్లు గుండాల గంగులు, గాంధీ, నాయకులు సత్యనారాయణ రెడ్డి, కోటిలింగం, బాబు, రామకృష్ణ, శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఇంటింటా తిరుగుతూ కుష్టువ్యాధిగ్రస్తుల సర్వే

## డా. సాయిశోభ, డా.సుష్మా లక్ష్మి






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శుక్రవారం లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ (ఎల్‌సిడిసి) టీం ద్వారా ఇంటింటి సర్వే తేదీ. 2-12-2024 నుండి 15-12 -2024 అనగా (14 రోజులు) జిల్లాలో నిర్వహిస్తున్న కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే జిల్లా కుష్టువ్యాధిగ్రస్తుల నిర్మూలన అధికారి డాక్టర్. సాయిశోభ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్‌సిడిసి రాష్ట్ర పరిశీలకులు డా.సుష్మా లక్ష్మి మల్లాపురం గ్రామంలో పనితీరును ఇంటింటా తిరుగుతూ పరిశీలించారు. అనంతరం వైద్య సిబ్బందికి మీటింగ్ నిర్వహించి వైద్య చికిత్స, మందుల ప్రాముఖ్యత గూర్చి వివరించారు వైద్య సిబ్బంది కుష్టి వ్యాధి అనుమాన వ్యక్తుల గుర్తించి పిహెచ్‌సి వైద్యాధికారి ద్వారా వ్యాధి నిర్ధారణపరిచి పిహెచ్‌సి ద్వారా ఉచిత ఎండిటి చికిత్స అందించినచో వ్యాధి పూర్తిగా నయం కాగలదని పేర్కొంటూ ప్రభుత్వం చేపట్టిన ఎల్సిడిసి కార్యక్రమం ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి యాదగిరిగుట్ట డా.పావని, డా. విల్లియమ్, డా.మాల్యాన్క, నోడల్ పర్సన్ ఈశ్వర్, డిపిఎంఓ ఎస్ ఆర్. రవీందర్ రెడ్డి, పి. రాములు, బసవరాజు, మాధవి, రమేష్ నాయక్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశాలు పెద్దమ్మ, అండాలు, ఇతర వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు హాజరైనారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్‌లో నమోదు

## చిలుకూరు మండలం

చిలుకూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో లబ్ధిదారులను గుర్తించేందుకు చిలుకూరు మండల కేంద్రం 14వ వార్డు జె జె నగర్ కాలనీ లో గ్రామ పంచాయతీ అధికారులు లబ్ధిదారుల నుండి సర్వే ద్వారా వివరాలను సేకరిస్తూ ఇంటి పన్ను,నల్లా పన్ను వసూలు చేస్తున్నారు,సర్వే వివరాలు ఎప్పటికప్పుడు యాప్ లో ఆన్లైన్ చేస్తున్నారు, ఇందులో అర్హత కలిగినటువంటి వారిని గుర్తించి త్వరలో ఇందిరమ్మ ఇండ్ల స్థానంలో ఐదు లక్షల రూపాయలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫ్ ద్దీన్, బిల్ కలెక్టర్ బ్రహ్మయ్య సిబ్బంది రామ కృష్ణ, ఉపేందర్, రాజు పాల్గొన్నారు.



## విశ్వహిందూ పరిషత్

# భువనగిరి పట్టణ అధ్యక్షులుగా కందికొండ సహదేవ్



భువనగిరి, మేజర్‌న్యూస్ : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణం లోని బ్రాహ్మణవాడ శివాల యంలో జరిగిన సమావేశంలో భువనగిరి పట్టణ అధ్యక్షులుగా కందికొండ సహ దేవ్‌ని యాదాద్రి భువనగిరి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా సాల్వేరు వేణుని నియామకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పొత్నక్ రాఘవేందర్ గారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ కార్యకలాపాలు మన జిల్లాలో గ్రామ గ్రామానికి విస్తరించడానికి కార్యకర్తలు తన మన ధన పూర్వకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 31 వరకు పరిషత్ కార్యక్రమాల విస్తరణ కోసం ధర్మ రక్షా నిధి ప్రతి హిందువు సమర్పించి విశ్వహిందూ పరిషత్ హిందూ సమాజాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర సహకార్యదర్శి తోట భాను ప్రసాద్ యాదాద్రి జిల్లా కోశాధికారి చామ రవీందర్ సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి పట్టణ ప్రచార ప్రముఖ్ బింగి భరత్ కుమార్ బజరంగ్దళ్ పట్టణ కన్వీనర్ నమిలే నవీన్ కోకన్వీనర్ జడల అక్షయ్ పోత్నక్ శివ నగర సంఘటన కార్యదర్శి పూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాములకు అన్న ప్రసాద వితరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రకాల మాల ధారణ స్వాములకు నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కాటేపల్లి దేవకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వర, సుబ్రహ్మణ్య, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు, హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి, అభిషేకాలు, పుష్పార్చన కుంకుమార్చన, పంచామృతాభిషేకాలు, అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కళ్లెం వెంకట్ రెడ్డి,కాముని సత్యనారాయణ, కళ్లెం శంబా రెడ్డి, మధుసూదన్ రెడ్డి స్వాములు పాల్గొన్నారు.

# కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల నిర్వహణ

నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి నియోజకవర్గంలోని మండలాల వారీగా నూతన కబడ్డీ అసోసియేషన్ ఎన్నికలు నేడు నిర్వహించనున్నట్లు సూర్యాపేట జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ భూలోకరావు, కన్వీనర్ కర్తయ్య లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొన్న గుర్తింపు పత్రాలు వారి వెంట తీసుకురావాలని సూచించారు. తుంగతుర్తి మండలంలో ఉదయం 8 గంటలకు, నూతనకల్ 10 గంటలకు, తిరుమలగిరి 11 గంటలకు, నాగారం 12 గంటలకు, మద్దిరాల మధ్యాహ్నం 2 గంటలకు, అర్వపల్లి మండలంలో సాయంత్రం 4 గంటలకు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు గుర్తింపు పత్రాలతో హాజరై పోటీలో పాల్గొనాలని వారు తెలిపారు.

సూర్య



# గ్రంథాలయాలు విజ్ఞాన పీఠికలు

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం



భువనగిరి, మేజర్‌న్యూస్ : గ్రంథాలయాలు విజ్ఞాన పీఠికలని వీటిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గ్రంథాలయాలు దేవాలయాలు రెండు సమానమని అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత పాలకులు గ్రంథాలయాల అభివృద్ధిని విస్మరించారని చెప్పారు. అవేస్ చిస్తీ చిన్న వయసులోనే గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం జిల్లాకు శుభ పరిణామన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అహర్నిశలు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కుతుందన్నారు. ఆ కోవలోనే అవేస్‌కి జిల్లా గ్రంథాల చైర్మన్‌గా పదవి వచ్చినట్లు చెప్పారు. జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి.రియాజ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో గ్రంథాలయాలు ముఖ్య పాత్ర పోషించాయని అన్నారు. భువనగిరి కోటకు ఒక చారిత్రాత్మక పేరు ఉందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ జిల్లాలోని ప్రతి మండల, గ్రామాలలో నూతన గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు కావలసిన మెటీరియల్ గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతానని అన్నారు. ప్రతి మండలాల్లో ఉన్న గ్రంథాలయాలను బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా తనకు పదవి వచ్చేలా సహకరించిన మంత్రులకు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు కే.గంగాధర్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం సుధీర్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, భువనగిరి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశం, వివిధ మండలాల నుండి జిల్లా మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌ను పూలదండలతో బోకెలతో ఘనంగా సన్మానించారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన - తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్







నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొంత నిధుల నుండి 80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక సంవత్సరం లోపే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఎలాంటి తారతమ్యాలు చూడకుండా పగడ్బందీగా నిర్వహించాలని సర్వే నిర్వాహకులకు సూచించారు. పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమల అనురాధ, పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, పగిళ్ల అశోక్ రెడ్డి, గుగులోత్ కృష్ణ నాయక్, తాడూరి లింగయ్య, ఎంపీడీవో సునీత, పంచాయతీ కార్యదర్శి రవి శర్మ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలోని బీరప్ప ఆలయం వద్ద సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారద్యంలో ప్రజా పాలన అద్భుతంగా అవుతుందని అన్నారు. తమపై నమ్మకంతో ప్రజలు అధికారాన్ని అప్పగించారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే అన్ని చెరువులను నింపామని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు, మంచినీటి సౌకర్యం, తాగునీటి సౌకర్యం, సాగునీటి సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు. అదేవిధంగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పక్కా ప్రభుత్వ భవనాలు ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయుచున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సిసి రోడ్లు నిర్మాణానికి ఆయన పూజలు చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుంబాల వెంకటరెడ్డి, షిక ఉపేందర్, స్థానిక నాయకులు నంద వెంకటేష్, లక్ష్మీ నరసయ్య, ఐలయ్య, చిన్న నరసింహులు, అచ్చిన సిద్దేశ్వర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి దేవాలయంలో

# గోమాతకు గోపూజా కార్యక్రమం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః మండల పరి'దిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో గోమాతకు గోపూజ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య,'దర్మకర్తలు గం'దం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్‌కుమార్, మేరిగ కవిత, వేముల నరసింహారావు, కోల కష్ణప్రసాద్, పెనుౌల్లి హనుమంతరావు,ఆలయ అర్చకులు హరీష్‌కుమార చార్యులు, ఆలయఈవో లక్ష్మణ్‌రావు, యరగాని గోపాలం, పూర్ణ,సంతోష్ కుమార్, అంజయ్య, శ్రీనివాస్, అనసూర్యమ్మ, వెంకాయమ్మ,లక్ష్మీ,యలమంచమ్మ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**'దనుర్మాస ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేసియున్న శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి దేవాలయంలో 'డిశంబర్ 16 నుండి జవనరి 15 వరకు జరగనున్న 'దనుర్మాస ఉత్సవాలలో భాగంగా ఉత్సవాల పోస్టర్‌ను ఆలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మీ ఆ'ద్వర్యంలో ఆవిష్కరించారు.కార్యక్రమంలో టిటిడి తిరుప్పావై ప్రచారకులు ముడుంబై దామోదరచార్యులు,అర్చకులు కవులూరి పురుషోత్తమశర్మ, కవులూరి శైలజ,గుడిపాటి అనిల్‌రా'దిక, గోగుల చంద్రకళ, చిట్యాల భవాని, గుత్తికొండ జానకి, పిల్లలమర్రి రమాదేవి, భారతమ్మ పాల్గొన్నారు.



# ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని పాదయాత్ర




మోతె, మేజర్‌న్యూస్ : ప్రజల ప్రాణాలను మంటగలిపి, రైతుల పంట పొలాలను బీడు భూములుగా మార్చే ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వెంటనే ఆపి, కంపెనీకి ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం మోతే మండల కమిటీ ఆధ్వర్యంలో మోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకే ఇథనాల్ కంపెనీని రద్దు చేయాలని, దాని నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు వెనక్కి తీసుకోవాలని కోరుతూ రావి పహాడ్, కూడలి, సర్వారం గ్రామాలలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు నాయకత్వంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమోతే మండలం రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ పనులు పూర్తి అయితే చుట్టుపక్కన గ్రామాలైన శెట్టి గూడెం, సర్వారం, కూడలి, కోట పహాడ్, అప్పన్నగూడెం, బురకచర్ల గ్రామాలతో పాటు అనేక గిరిజన తండాలు, వీటితో పాటు చుట్టుపక్కన ఉన్న అనేక గ్రామాలలో నివాసం ఉంటున్న ప్రజల ఆరోగ్యం పైఇథనాల్ కంపెనీ కాలుష్యం తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇథనాల్ కంపెనీ వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, చర్మ వ్యాధుల తో పాటు గుండె, మెదడు, కిడ్నీ, లివర్ తదితర వ్యాధులకు గురై ప్రజలు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీని మూలంగా భవిష్యత్తులో చుట్టూ 12 కిలోమీటర్ల మేర మనుషులు నివాసం ఉండే పరిస్థితి లేదన్నారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం మూలంగా రైతుల పంటలు పూర్తిగా నాశనం అవుతాయని. దీంతో బంగారం పండే పంట భూములు బీడు భూములుగా మారే ప్రమాదం ఉందన్నారు. ఈ ఫ్యాక్టరీ నుండి విడుదల అయ్యే వ్యర్థాలను పక్కనే ఉన్న పాలేరు రిజర్వాయర్ లోకి వదిలితే చుట్టుపక్కన ఉన్న భూగర్భ జలాలు పూర్తిగా తగ్గిపోయి నీరు కలుషితంగా మారి ప్రజలు, రైతులు, పశువులు, చేపలు, మూగజీవులు బలయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ ఇథనాల్ కంపెనీ కి వ్యతిరేకంగాతెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు మీదికి వచ్చి ఎన్ఎంకె ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ప్రజలు రాజకీయాలకు అతీతంగా పోరాటం చేస్తున్నారని ఈ పోరాటంలో ప్రజలు కలిసి రావాలని కోరారు.

**డివైఎఫ్ఐ, మాజీ ప్రజా ప్రతినిధులు మద్దతు**

ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నిర్వహిస్తున్న పాదయాత్రకు డివైఎఫ్ఐ, మాజీ ప్రజా ప్రతినిధులు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిళ్ళ నవీన్, కూడలి మాజీ సర్పంచ్ గోపి, సర్వారం ఎంపీటీసీ మేకల ఉమా శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు పాదయాత్రలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాసాని కిషోర్, బోయిల్ల నవీన్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కక్కిరేణి సత్యనారాయణ, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాం, నాగం మల్లయ్య, జంపాల స్వరాజ్యం, దోసపాటి శ్రీను, గుగులోతు కృష్ణ నాయక్, కొండ భాస్కర్, సోమగాని మల్లయ్య, నాయకులు వెలుగు మధు చేగువేరా, ఎర్రబోయిన మల్సూర్, కోడి లింగయ్య, బానోత్ రమేష్, ములుకూరి మణెమ్మ, పొడపంగి ఈదయ్య, కొప్పు వెంకన్న, దాసరి వెంకన్న, వెలుగు కృష్ణ, పగిళ్ల సంగయ్య, ములకలపల్లి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### – చింతలపాలెం మండలాన్ని అభివద్ధిలో ముందజలో ఉంచుతా

### – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



చింతలపాలెం,మేజర్‌న్యూస్ః హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చుదిద్దుతానని,చింతలపాలె ం మండలాన్ని అభివద్ధి పథంలో ముందు ఉంచుతానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో రూ.20 కోట్లతో నిర్మించే మల్లారెడ్డిగూడెం నుండి రామాపురం, రేవూరు 10 కి.మీ డ బుల్‌రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి ఉత్తమ్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇరిగే షన్, త్రాగునీరు, రోడ్లు, గురుకుల పాఠశాలలు, జూనియర్,డిగ్రీ కళాశాల, విద్య, వైద్యం వంటి రంగాలలో ముందుచడం జరిగిందని, రాోయే కాలంలో నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో ఉంచుతానని పేర్కొన్నారు. రూ.10కోట్లతో చౌటపల్లి నుండి మేళ్లచెర్వు, రూ.26కోట్లతో లింగ గిరి నుండి కల్మల్‌చెర్వు వరకు, రూ.23 కోట్లతో అమరవరం నుండి అలింగాపురం వరకు డబుల్‌రోడ్లు మంజూరు అయ్యాయని త్వరలో డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఈఈ సీతారాం, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, అ'దికారులు, సిబ్బంది, ప్రజాప్రతిని'దులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాల్లోని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః అంగన్‌వాడి కేంద్రాల్లోని సదుపాయాలను గర్భిణీలు,ాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి కోరారు. శుక్రవారం మున్సిపాలిటి పరి"దిలోని రామాపురం అంగన్‌వాడి కేంద్రం 1,2లతో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు అ'రాభ్యాసం చేయించారు. కార్యక్ర మంలో ప్రాథమిక పాఠశాల హెచ్ఎం అనసూర్య, అంగన్‌వాడి టీచర్లు చింతమల్ల ప్రీతి,వాస అన్నమ్మ, ఆయా,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహ ఆవిష్కరణకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ మహామ్మరిని రూపుమాపిన మహనీయుడు జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా నేడు సాయంత్రం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రతీ ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని జిట్టా అభిమానులు శుక్రవారం మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసి తెలంగాణ సాధనకు కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణా రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా ప్రతీ ఒక్కరు భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నాయకుడు సోమారం శంకర్,పాశం శంకర్ రెడ్డి,కడెం సాయిలు,గాండ్ల రవి,మద్దూరి జంగయ్య,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఆర్పీల అరెస్ట్



కోదాడ, మేజర్‌న్యూస్ : తమ సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం హైదరాబాద్ వెళుతున్న కోదాడ మున్సిపల్ మెప్మా ఆర్పీలను ముందస్తుగా తెల్లవారుజామున 5 గంటలకు పట్టణ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో వారు నిరసన తెలిపారు. వారికి మద్దతుగా సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ, టౌన్ కార్యదర్శి ఎం ముత్యాలు, టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో యూనియన్ అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి రాజ్యం, సత్య కుమారి, దేవి. మమత తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని కనకదుర్గాదేవి దేవాలయంలో శుక్రవారం ్రాహ్మణ సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ్రాహ్మణ సంఘం అ'ద్యక్షుడు డాక్టర్ నారపర రాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ్రాహ్మణులు సంఘటితంగా ఉండి గాయత్రి భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. మొదట కనకదుర్గాదేవి అమ్మవారికి అర్చకులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ ఉపా'ద్యక్షుడు ముడుంబ దామోదరచార్యులు, ప్ర'దాన కార్యదర్శి 'దూళిపాళ రామకష్ణప్రసాద్, కోశా'దికారి శ్యాంసుందర్,అర్చకులు నరగిరి నా'దుని రంగభట్టాచార్యులు,్రాహ్మణ పెద్దలు ాచిమంచి వెంకటేశ్వరశర్మ,చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.



# తెలంగాణ సర్వ శిక్ష ఉపాధ్యాయలకు టి.జె.ఏ.సి మద్దతు

### పన్నాల గోపాల్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత మూడు రోజుల నుండి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు జరుగుతున్న ఉద్యోగుల దీక్షను సందర్శించి సంఘీభావం తెలిపిన టీజేఎస్ నల్గొండ జిల్లా అధ్య క్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమగ్ర శిక్షా పనిచేస్తున్న ఉద్యోగులందరూ కాంట్రాక్టు పద్ధతులో విధులు నిర్వహిస్తున్నారు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రాథమిక విద్యా స్థాయిలో విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తు న్నారు. రాష్ట్రవ్యాప్తంగా గత 18 సంవత్సరముల నుండి 19600 మందికి పైగా ఉన్నారు. గత ప్రభుత్వము రెగ్యులర్ చేస్తామని మభ్యపెట్టి చేయలేదు ప్రస్తుత ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారు కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరము అయినప్పటికీ వీరు పట్ల నిర్లక్ష్య వైఖరి కొన సాగిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీరి సమస్యలను వెంటనే పరిష్కరించి ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు

# ఆన్‌లైన్‌లో ఏబీసీ ఐడి నమోదు చేసుకోవాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్లో ఏబీసీ ఐడి నమోదు చేసుకోవాలని యూని వర్సిటీ అధికారులు తెలిపారు. యుజిసి నిబంధనల ప్రకారం 2021, 2022, 2023 విద్యా సంవత్సరాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థిని విద్యార్థులు అందరూ తప్పనిసరిగా ఏబీసీ ఐడీ పొందాలని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళాశాల ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్ గంజి తెలిపారు.దీని కోసం అడ్మిషన్ నెంబరు, మొబైల్ నెంబరు, ఆధార్ కార్డు, పాన్ కార్డు అవసరమవుతాయని తెలిపారు. అలాగే 14, 15 తేదీలలో జరగాల్సిన కాంటాక్ట్ తరగతులు టీజీ పిఎస్సి గ్రూప్ ఐఐటి పరీక్షల కారణంగా రద్దు చేయబడినవి. తరగతుల తదుపరి షెడ్యూ ల్‌ను తర్వాత ప్రకటించబడునని చెప్పారు. ఇతర వివరాలకు ఓపెన్ యూనివర్సిటీ వెబ్ సైట్, స్టడీ సెంటర్ జేఏసిటి బొజ్జా బాలయ్య 9000590545 నంబర్ ని సంప్రదించాలని తెలిపారు.

# ఘనంగా తిరుపతమ్మ తల్లి పండుగ వేడుకలు

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామంలో తిరుపతమ్మ తల్లి పండుగ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలంతా జల బిందెలతో సామూహికంగా వెళ్లి తల్లికి జలాభిషేకాలు నిర్వహించారు. అనంతరం తిరుపతమ్మ తల్లికి బోనాలను తయారుచేసి చెల్లించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం పోతరాజులకు వనదేవతలకు యాట పోతులను, కోడిపుంజులను బలిహరణ చేశారు.జల బిందెలు, బోనాలు ఊరేగింపుగా వెళుతున్న సందర్భంలో కోలాటాలు వేయుచూ, ఉయ్యాలలు ఊగు తూ, పాటలు పాడుతూ, భజనలు చేశారు. ఈ కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, మహిళలు, భక్త ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు వాడాలి

### జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : రైతుల కష్టాన్ని గుర్తిస్తూ వారిని మరింతగా ప్రోత్సహించి బహుమతులను అందజేయడం అభినందనీయమని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో కోరమండల్ ఫెర్టిలైజర్స్ (గ్రోమోర్) ఎరువుల సంస్థ రైతు సంబరాల పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన డ్రాలో గెలుపొందిన రైతులకు బహుమతులను అందజేసే కార్యక్రమానికి ఆ సంస్థ ఏపీ, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు తో కలిసి నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.కరోనా సమయంలో అన్ని ఉత్పత్తులు ఆగిపోయిన దేశానికి అన్నం పెట్టిన ఘనత రైతులదే అన్నారు. 140 కోట్ల జనాభాకు320 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు పండించి ఇతర దేశాలకు సైతం పంపించే ఘనత మన రైతులకే దక్కుతుందన్నారు. అవసరం ఉన్న వరకు రసాయనిక ఎరువులతోపాటు సేంద్రియ ఎరువులను ఉపయోగించి నేల సంరక్షణకు పాటుపడాలన్నారు. కోరమండల్ సంస్థ కేవలం వ్యాపార ధోరణితో కాకుండా రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. అనంతరం డ్రాలో గెలుపొందిన విజేతలకు ట్రాక్టర్,బుల్లెట్ బైక్‌ను అందజేశారు. చిలుకూరుకు చెందిన రైతు మక్బూల్ పాషా ట్రాక్టర్ గెలుపొందగా పెన్‌పహాడ్ మండలం అనంతరం గ్రామానికి చెందిన రైతు రవికుమార్ బుల్లెట్ బైక్‌ను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి, డీజీఎం వెంకటేశ్వర్లు, ఏడిఏ ఎల్లయ్య, ఏవో రజని, సీనియర్ మేనేజర్ ప్రసాద్, తిరుమల రెడ్డి డీలర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం స్వీపర్ల వేతనాల పెంపుకు కృషి

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రంథాలయాలలో పార్ట్ టైం స్లీపర్లుగా పనిచేస్తున్న తమకు వేతనాలను పెంచి, అర్హతలను బట్టి రెగ్యులర్ చేయాలనీ కోరుతూ పార్ట్ టైం స్వీపర్ లు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవేటి రామారావు అయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను రాష్ట్ర గ్రంధాల సంస్థ అధ్యక్షులకు రాష్ట్ర గ్రంధాలయ సాస్ డైరెక్టర్‌కు విన్నవించాలని వినతి పత్రం లో కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ మీకు జీతాలు పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్ట్ టైమ్ స్వీపర్‌లు హుస్సేన్, మధు, శివ, నాగమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ శాలువాతో సన్మానం చేశారు.

# ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభ

### పలువురు ప్రముఖుల ఘన నివాళులు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : ఈనెల 1న కన్నుమూసిన ఓరుగంటి సత్యనారాయణ సంతాప సభను 13వ తేదీ శుక్రవారం మండల కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించినారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్, మాజీ పార్లమెంటు సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావులు హాజరై మాట్లాడుతూ ఓరుగంటి సత్యనారాయణ అందరి రాజకీయ నాయకులతో సత్సంబంధాలను కలిగి ఉన్నాడని, అజాతశత్రువు అని, నియోజకవర్గస్థాయి ప్రజల హృదయాలలో మంచి స్థానము పొందిన వ్యక్తి అని. ఉపాధ్యాయ వృత్తి నుండి రిటైర్డ్ అయిన తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి అని అతనిని కొనియాడినారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మహిళా నాయకురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగ ర గోవర్ధన్, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, చింతకుంట్ల వెంకన్న, పలువురు ప్రముఖుల ఘన నివాళులు బుర్ర శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అనుకు, కుంచాల ప్రవీణ్ రెడ్డి, పాలవరపు సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు కుటుంబీకులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# జిట్టా విగ్ర ఆవిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించిన ఉద్యమకారులు



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రం సాధన కోసం పని చేసిన వ్యక్తి స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్ర ఆవిష్కరణ ఈనెల 14న నిర్వహిస్తున్నారు శుక్రవారం పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించ డంలో ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి అని అంతేకా కుండా బీఆర్ఎస్ పార్టీ ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉందంటే జిట్టా బాలకృష్ణారెడ్డి తోటే అని అన్నారు. అహర్నిశలు సొంత పనులను వదులుకొని ఉద్య మమే కీలకమని తన ఆస్తులను అమ్ముకొని తెలంగాణ ఉద్యమం కోసం పనిచేసిన జిట్టా బాలకృష్ణారెడ్డి ని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన చేసిన త్యాగాలను కొనియాడారు ఆయన మరణించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలలో నిలిచి ఉంటాడని అన్నారు భువనగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసిన మొట్టమొదటి వ్యక్తి జిట్టా బాలకృష్ణారెడ్డి అని రాబోయే రోజుల్లో ఆయన చేసిన చరిత్రను తెలియజేయాలని ఉద్దేశంతోనే నేడు బీబీనగర్ మండల కేంద్రంలో జిట్టా బాలకృష్ణారెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిట్టా అభిమానులు ఉద్యమకారులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కుంభం వెంకట్ పాపిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య నాయకులు కాసుల వెంకన్న జిల్లా మైనార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రావుఫ్ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి చిలుగురి సత్తిరెడ్డి కూసంగి శ్రీనివాస్ నానాచర్ల రమేష్ బొల్లు శ్రీనివాస్ బత్తిని రవీందర్ గౌడ్ అంబటి మోహన్ కొండూరు సత్తయ్య మస్కు నరసింహ ఎర్ర మహేష్ కూర వెంకటేష్ బత్తిని బిక్షపతి ఎమ్మె మల్లేష్ దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొని సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణం 2వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పాల్గొని సర్వేను పరిశీలించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అవగాహనా సదస్సులో కలెక్టర్ హనుమంత రావుతో పాల్గొన్నారు. గత ప్రభుత్వం పేద వాల్లకు ఒక్క ఇల్లు ఇయ్య లేదని ఎంతో మంది పేదలు ఇండ్లులేక ఇండ్లపై రేకులు వేసుకుంటే గాలి వానలకు రేకులు కొట్టుకు పోయి, పై కప్పు దెబ్బతిని వారు ఉండడానికి ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారాని స్వయంగా పాదయాత్రలో,ఊర్లు తిరిగే సమయంలో చూసామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి 5లక్షలతో ఇల్లు కట్టే కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.ఈ మంతు చివరిలో  ఇండ్ల సర్వే పూర్తవుతుందని అన్నారు, త్వరలో ప్రతి మండలంలో ఒక మోడల్ హౌస్ కట్టడం జరుగితుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.

# వేములకొండ మత్స్యశాఖ ఎన్నికల నోటిఫికేషన్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ శుక్రవారం జారీ చేశారు.ఈనెల 17,18,19 తేదీలలో నామినేషన్లు 20న పరిశీలన 21న ఉపసంహరణ ఉంటుందని ఈనెల 26న పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర సదస్సు కరపత్రం ఆవిష్కరణ

వలిగొండ, మేజర్‌న్యూస్ : ఈనెల 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఉద్యమ కళాకారుల కరపత్రాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఉద్యమ కళాకారులది అగ్రస్థానమని మాట ఆటపాటలతో గ్రామ గ్రామాన తిరిగి మహానగరం  వరకు విస్తరించి ధూమ్ దాములతో దుమ్ము లేపి ఆంధ్ర పెత్తందారుల పాలనకు అంతం పలికి స్వరాష్ట్ర సాధనలో ప్రత్యేక స్థానం పొందిన వారు కళాకారులను ఆయన అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సదస్సుకు జిల్లాలో నలుమూలల నుండి ఉద్యమ కారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి, యాదాద్రి భువనగిరి ఉద్యమకారుల ఫోరం గౌరవ అధ్యక్షులు కళ్లెం లక్ష్మారెడ్డి, జిల్లా ఉద్యమ కళాకారుల కన్వీనర్ మల్లం వెంకటేశం, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, బత్తిని సత్యనారాయణ, అరూర్ మాజీ సర్పంచ్ జినుకల దానయ్య, ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకుడు ఎండి ఇమామ్ కొండూరు సత్తయ్య, దండ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనోయిన హుస్సేన్  రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో నెట్టె వెంకటేశ్వర్లు అ'ద్యోతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేనుఅ'దిక మందితో సర్వే చేయించాలన్నారు. కార్యక్రమంలో నూకల లక్ష్మీనరసమ్మ, కొప్పుల నాగమ్మ,షేక్ ఖాసీం, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, మాదూరి నరసింహాచారి,సిద్ధిల వెంకటయ్య పాల్గొన్నారు.

# ఘనంగా సెమీక్రిస్మస్

## 50 మంది వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఘనంగా ఏపూర్‌నీతి సూర్యుడు ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు మండల కేంద్రంలోని ఏపూర్ గ్రామంలో నీతి సూర్యుడు ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు రెవ. డా. పంది మార్కు దీవెనమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగికులు రెవ.డా.పి. జాన్ మార్కు, బిషప్ దుర్గం ప్రభాకర్, రజ్జి డేవిడ్ లు పాల్గొని క్రీస్తు బోధనలు ప్రవచనాలు చెప్పారు. అనంతరం వారికి సన్మానం చేసి వారి చేతుల మీదుగా 50 మంది పేద వితంతు, వృద్ధ మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. 200 మంది క్రైస్తవ భక్తులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ అధ్యక్షులు రెవ.డా. జలగం జేమ్స్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ యడవెల్లి అబ్రహాము, రెవ. చెట్టుపల్లి కిరణ్‌కుమార్, డికెన్ ఫాదర్ శ్యాగా యాకోబు, ఇజ్రాయెల్, రాజు, పవన్ కుమార్, ప్రవీణ్ కుమార్, నవీలె రాములు, నెల్లచర్ల నగేష్, గండమళ్ళ రవి, శంబయ్య, కృపాకర్, నెళ్లచెర్ల శివతేజ, సంద్ర వెంకన్న పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా చదవడంతోనే ఉత్తమ ఫలితాలు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్ న్యూస్ : పరీ'ల సమయంలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదవడం ద్వారా ఉత్తమ ఫలితాలు సా'దించవచ్చని మోటివేషనల్ స్పీకర్ చిట్టెంశెట్టి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థులు పరీ'ల సమయంలో మంచి ఫలితాలు సా'దించుటకై 'దైర్యాన్ని కోల్పోకుండా ఉండేందుకు విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఒక ల్యాన్ని ఎంచుకుని దానిని ల్యాన్ని సా'దించేందుకు ఫేస్‌బుక్,ఇన్‌స్ట్రాగామ్,టీవీ వంటి వాటిరికి దూరంగా ఉండి, సమయాన్ని వథా చేయకుండా ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జయవాణి, ఉపా'ద్యాయులు పాల్గొన్నారు.

# ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

సూర్యాపేట (కలెక్టరేట్), మేజర్‌న్యూస్ : మోతె మండలంలోని రాయిపాడు గ్రామంలో నిర్మించే ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేయాలని ఎన్‌ఎంకె వ్యతిరేక పోరాట కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కమిటి నాయకులు మాట్లాడుతూ విత్తనాల కంపెనీ వలన నీరు గాలి కలుషితం అయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార ఉత్పత్తుల కొరత కూడా ఏర్పడడంతోపాటు, కలుషితమైన నీటి మూలంగా పంట పొలాలు దెబ్బ తినడమే కాకుండా, ప్రజలు అనారోగ్యం బారిన పడతారన్నారు. అమెరికాలో కూడా ఈ ఫ్యాక్టరీ వలన ప్రజలకు అనేక నష్టాలు జరిగినట్లు ఆదేశ వార్షిక నివేదికలు వివరించాయన్నారు. మన రాష్ట్రంలో నిర్మల్ జిల్లా దిలావత్‌పూర్‌లో నిర్మించే ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు ఆందోళనతో ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. ఫ్యాక్టరీ వ్యర్థాల వల్ల దీర్ఘకాలిక వ్యాధులతోపాటు క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం పొంచి ఉందన్నారు. రైతులు, ప్రజలకు నష్టం జరిగే ఎన్‌ఎమ్‌కె ఇథనాల్ కంపెనీ పర్మిషన్ రద్దు చేసి ప్రజలను రైతులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు, ఎంసిపిఐయు రాష్ట్ర నాయకులు వరికుప్పల వెంకన్న, సిపియుఎస్ఐ ఆర్ఎం చామకూరి నర్సయ్య, దళిత మహాసభ రాష్ట్ర నాయకుడు వెంకట్ యాదవ్, సిపిఐ ఎంఎల్ రామచంద్రన్ బాలస్వామి, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్, ఎఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లుబెల్లి వెంకట్‌రెడ్డి, పోరడ్ల దశరధ, బొల్లె వెంకన్న, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి నజీర్, పిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వెంకటయ్య



మునుగోడు.మేజర్: రాజీ మార్గమే రాజమార్గం అని చండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.వెంకటయ్య అన్నారు. ఈ నెల 14 శనివారం మెగా లోక్ అదాలత్ సందర్భంగా శుక్రవారం ఆయన మునుగోడు సూర్య నియోజకవర్గ ప్రతినిధితో మాట్లాడుతూ కక్షి దారులు మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ఇరువర్గాలు రాజీ పడటానికి మెగా లోక్ అదాలత్ చక్కటి సువర్ణ అవకాశం లాంటిదని తెలిపారు. క్షణికావేశంలో ఇరువర్గాలు పుట్టింపులకు పోయి కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకుంటున్నారన్నారు. మెగాలోక్ అదాలత్ ద్వారా తమ సమస్యల్ని పరిష్కరించి కొని సమయాన్ని ఆదా చేసుకోవాలన్నారు. చండూరు సర్కిల్ పరిధిలో నమోదు అయి పెండింగ్లో ఉన్న రాజీ పడదగిన కేసులను శనివారం నల్గొండ కోర్టులో మెగా లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని ప్రతి కక్షిదారుడు రాజీ పడి అన్నదమ్ముల మెలగాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారు సైతం మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని వారిపై నమోదైన కేసులను క్లియర్ చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ భక్తుల పట్ల వివక్ష తగదు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రజాప్రతిని'దుల సిఫారసు లేఖలను ఆమోదించకపోవడం తెలంగాణ భక్తుల పట్ల వివ' చూపినట్లే అవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటే శ్వర్లుగిరిజలు అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్ని దశ్ధాలుగా ఉన్న  సంప్రదాయ పద్ధతులను గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.ప్రస్తుతం అ'దికారంలో ఉన్న చంద్రాబు ప్రభుత్వం టిటిటి ోర్డు గత సంప్రదాయాన్ని  కొనసాగించాలన్నారు.ఈవిషయమై  తెలంగాణ  మంత్రులు,ప్రజా ప్రతిని'దులు గత సంవత్సరకాలంగా పలుమార్లు ఆంద్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికి పట్టించుకోకపోవడం సరినైది కాదన్నారు. ఇటీవల హైదరాద్ వచ్చిన టిటిడి ోర్డు చైర్మన్ బిఎస్ నాయుడు మాజీ మంత్రి అయిన హరీష్‌రావును కలసి తెలంగాణ ప్రజాప్రతిని'దుల సిఫారసు లేఖలను తెలంగాణ భక్తుల విఐపి దర్శనానికి అనుమతించాలని విన్నవించారు. టిటిడి ోర్డు చైర్మన్ ఏపి సిఎంతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని నెలరోజులు దాటిన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ విషయమై సిఎం రేవంత్‌రెడ్డి ఏపీ సిఎం చంద్రాబు నాయుడితో చర్చించి సరైన నిర్ణయం తీసుకుని తెలంగాణలో ఉన్న నాలుగున్నర కోట్ల భక్తుల మనో భావాలను గౌరవించే వి'దంగా చూడాలని వారు కోరారు.

# స్వాములకు అన్నప్రసాద వితరణ చేయడం అభినందనీయం

## శ్రీధర్మశాస్త్ర సేవలు మరింతగా కొనసాగించాలి

## మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి



సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః మాలాధారణం చేసిన స్వాములకు శ్రీధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శబరినగర్ శ్రీధర్మశాస్త్ర అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి అన్నవితరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో కూడా శ్రీధర్మశాస్త్ర సేవలు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇట్టి సేవలకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. ఆధ్యాత్మికత సేవతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్‌చైర్మన్ పుట్ట కిషోర్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, బూర బాలసైదులు గౌడ్, సుంకరి రమేష్, సేవా సమితి సభ్యులు ఎర్రంశెట్టి ఉపేందర్, తోట నర్సయ్య, మేరెడ్డి ప్రకాష్, శ్రీకాంత్, సిహెచ్ కృష్ణ, యం కృష్ణ, చెంచల లక్ష్మణ్, వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు

చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ నాగేశ్వరరావు సూచనలతో, సూర్యాపేట షీ టీమ్స్ మహిళా ఎస్సై నీలిమ శుక్రవారం పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల డిగ్రీ కళాశాలలో గంజాయి, డ్రగ్స్, మత్తుమందులపై, సైబర్ నేరాలపైన పోలీసు కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురిచేస్తేసూర్యాపేట షీ టీం ఫోన్ నంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని బరోసా ఇచ్చారు. చదువుకునే ప్రతి విద్యార్థి, యువతి యువకులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురికావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలుపవద్దన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్‌మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టుకోవద్దని సూచించారు. మొబైల్ యాప్‌లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింక్‌లను క్లిక్ చెయవద్దని హెచ్చరించారు. గంజాయి, మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సునీల్, షీ టీమ్స్ ఎఎస్సై సాలయ్య, పోలీస్ సిబ్బంది మేగ్య నాయక్, కళాబృందం సభ్యులు యల్లయ్య, గోపి, కృష్ణ, చారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోమటిరెడ్డి ప్రతీక్ క్రికెట్ పోటీలు ఉత్సవ భర్తీగా సాగుతున్నాయి : అబ్బాగోని రమేష్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ పట్టణం లోని ఎన్జీ కళాశాలలో ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో క్రికెట్ పోటీలు ఉత్కంఠ భరితంగా జరుగుతు న్నాయి. గురువారం నాలుగు మ్యాచ్లు జరగగా ఒక్కొక్క జట్టు 10 ఓవర్లలో 120 నుంచి 150 రన్స్ వరకు చేసింది. దీంతో చేజింగ్‌లో క్రీడాకా రులు ఫోర్లు, సిక్స్‌తో బాలును నాలుగు వైపులా బౌండరీలు దాటించారు. దీంతో అక్కడికి వచ్చిన క్రీడాభిమానుల ఈలలు, కేరింతలతో ఎన్జీ కళా శాల గ్రౌండ్ సందడిగా మారింది. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నల్గొండ ప్రీమియర్ లీగ్ సీజన్- 5 పోటీలలో మొత్తం 64 జట్లు పాల్గొన్నాయి. ఈనెల 20 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తన కుమారుని జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం క్రికెట్ పోటీలను నిర్వహిస్తూ క్రీడాకారులకు అండగా నిలుస్తున్నాడని అన్నారు. నల్గొండ పట్టణం ఎన్జీ కళాశాలలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్- 5 పోటీలను పరిశీలించి అనంతరం తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను ఆదుకోవడంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముందుంటారని తెలిపారు. పట్టణ ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ క్రీడా పోటీలను తిలకిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆర్గనైజర్స్ ప్రదీప్ నాయక్, ఆలకుంట్ల మోహన్ బాబు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, ముత్తినేని నాగేశ్వరరావు, బోనగిరి ప్రభాకర్, శ్రీధర్, గుండగోని సాయి, గుండగోని రాజేష్, శ్రీనివాస్, కోమటిరెడ్డి శేఖర్ రెడ్డి, ఏర్పుల శ్రవణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. దివంగత మాలాద్రి జ్ఞాపకార్థం క్రీడాకారులకు అన్నదానం నిర్వహించారు.

# ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు చేరుకునేందుకు కృషి చేయాలి

## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం కాచారం గ్రామంలో వడ్డే మహదేవ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డే ఉపేందర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్ ను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో రాణించాలని అన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. పేదరికం సమస్యలు నిర్మూలించాలంటే ఒక విద్యతోనే సాధ్యమవుతుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేదరికంలో ఉంటూ అనేక ఇబ్బందులు పడ్డా పట్టు వదలకుండా చదువుకొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలన్నారు. కాచారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు 20 కంప్యూటర్లు అందజేస్తారని అదేవిధంగా సింగిల్ పేరెంటు విద్యార్థిని విద్యార్థులను తగిన విధంగా ఆదుకునేందుకు తన వంతుగా సహకరిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగే సమాధానాలు రాబట్టారు. అదేవిధంగా విద్యార్థులను ప్రశ్నలు అడగాల్సిందిగా కోరగా విద్యార్థులు కూడా ఆయనను పలు ప్రశ్నలు అడగగా ఆయన సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన చెప్పిన రెండు రామచిలుకల కథ ఆకట్టుకుంది. మద్యపానం, మత్తు పదార్థాలు, డ్రగ్స్ తో విద్యార్థులు యువత భవిష్యత్తు నాశనం అవుతుందని వాటికి దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అమ్మాయిలు ధైర్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని అన్నారు. అన్ని రంగాలలో అమ్మాయిలు దూసుకుపోవడం అభినందనీయమని అన్నారు. ప్రతిరోజు క్రీడలు, పాటలతో పాటు యోగ ప్రణయామం, ఆసనాలు వంటివి చేయాలని దీని వల్ల శారీరక మానసిక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసం ఏకాగ్రత లేకపోతే ఏమీ సాధించలేమని అన్నారు. పౌరుషం పట్టుదలతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. అన్నిటికంటే విద్యకే అత్యంత ప్రధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ఘనంగా పాటలతో స్వాధం పలికారు. అనంతరం విద్యార్థులు కుంగు ఫూ , కరాటే ప్రదర్శనలు జరిపి ఆకట్టుకున్నారు. అనంతరం వడ్డే మహదేవ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డే ఉపేందర్ అందజేసిన ఉచిత స్టడీ మెటీరియల్ను ఆయన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వడ్డే ఫౌండేషన్ చైర్మన్ వడ్డే ఉపేందర్ గవర్నర్ను ఘనంగా సత్కరించారు. ఆ తరువాత ధర్మారెడ్డి గూడెంలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులు పలువురు నాయకులు నుండి ఆయా సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. సాధ్యమైనంతవరకు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డే మహదేవ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డే ఉపేందర్ గవర్నర్ ను శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో దడిగే ఇస్తారి, కొల్లూరి రాజయ్య, బండారు మౌనిక, సిద్ధులు శేఖర్ కృష్ణయ్య పాల్గొన్నారు.

# గ్రూప్ టు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

## అదనపు ఎస్పీ నాగేశ్వరరావు



సూర్యాపేట, మేజర్‌న్యూస్ : ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరిగే గ్రూప్-2 రాత పరీక్షకు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట పట్టణంలో 30, కోదాడ పట్టణంలో 19 పరీక్ష కేంద్రాలు ఉన్నాయన్నారు. ఈ కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్‌నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుంపులుగా చేరవద్దని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్‌టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్‌లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్ళడానికి అనుమతిలేదన్నారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే ముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించాలని పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాలు వేగంగా నడపవద్దని, పరీక్షా కేంద్రాలకు సమయానికి రావాలని కోరారు. ఇబ్బందిపడకుండా ముందురోజే పరీక్షా కేంద్రాల పూర్తి అడ్రస్‌ను పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు. చివరి నిమిషంలో హడావుడి పడుతూ, ఆదరాబాదరాగా పరీక్ష కేంద్రాలకు టెన్షన్‌తో రాకుండా ముందుగా బయలుదేరి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష వ్రాయాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రేస్ ప్రభుత్వంలో పేదింటి నిరుద్యోగులకు అన్యాయం

## మెరిట్ లిస్ట్‌లో లేని వారికి ఉద్యోగం కల్పించిన అధికారులు ప్రశ్నించినందుకు అక్రమ అరెస్టు



సంస్థాన్ నారాయణపురం.మేజర్ న్యూస్‌: నిరుద్యోగ యువతకు అండగా ఉంటాన్న కాంగ్రేస్ ప్రభుత్వంమే వారి పాలిట శాపంగా మారింది. మెరిట్ లిస్ట్‌లో ఉన్న వారిని కాదని ఇంటర్వ్యూకు రాని అనర్హులకు ఉద్యోగం కెటాయించడంతో బాధిత యువతలు నారాయణపురం మండలకేంద్రంలో ధార్న నిర్వహించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రాలంలోని మోడల్ స్కూల్, కస్తూర్బి గాంధీ స్కూళ్లలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కేర్ టేకర్,హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ ఉద్యోగాలకు అక్టోబర్ 8వ తేదిన దరఖాస్తు చేసుకున్నారనివారు తెలిపారు. ఎంఈవో శ్రీనివాస్ 1.3 ప్రకారం కేర్ టేకర్ ఇంటర్వ్యూ నిర్వహిస్తామని పిలిచి పై అధికారులు రాలేదని చెప్పి మళ్ళి రెండు రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మమ్మల్ని తిరుగి పంపిచారని తెలిపారు. రెండు రోజుల క్రితం 1.3 ప్రకారం మెరిట్ లిస్ట్‌లో లేని వారికి కేజీబీవి ఎస్‌వో శివరంజిని ఫోన్ చేసి మోడల్ స్కూల్లో జాయిన్ అడార్ కాపీ లేకుండానే జాయిన్ కావాలని చెప్పారు. విషయం తెలుసుక్కు నిరుద్యోగ యువతులు ఎమ్ఈవో అధికార పార్టీ నాయకులకు అనుగునంగా వారికి ఉద్యోగం కెటాయించాలరని అవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతులకు అన్యాయం జరిగిందని శుక్రవారం మండలంలోని స్థానిక చౌరస్తాలో భైఠాయించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాకు న్యాయం చేయాలని మోరపెట్టుకున్నారు. విషయం తెలుసున్న స్థానిక పోలీసులు అక్కడి వచ్చి వారిని బలవంతగా లాకెళ్ళి వారిపై అక్రమ కేసులు పెట్టారని బాధిత యువతులు తెలిపారు.

# రెండవ విడత దళితబం'దు ని'దులను విడుదల చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రెండవ విడత దళితబం'దు ని'దులను వెంటనే విడుదల చేయాలని దళితబం'దు సా'దన సమితి నాయకులు పల్లెపంగ నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితబం'దు సా'దన సమితి రాష్ట్ర అ'ద్యఁడు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య ఆదేశానుసారం శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత పా'పాతి అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో ఎన్నికల ముందు అ'దికారులచే ఎంపిక కాబడి ని'దులు అకౌంట్లో పడిన తరువాత ఎన్నికల కోడ్ కారణంగా డ్రా చేసుకోలేకపోయామని అన్నారు.ఈ నెల 16 తేదీ నుండి జరగోయే అసెంబ్లీ సమావేశాల్లోగత ప్రభుత్వ అ'దికారులచే ఎంపిక చేయబడ్డ రెండవ విడత దళితబం'దు లబ్ధిదారుల ఖాతాల్లో ని'దులు విడుదల చే యాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ఎమ్మెల్యేలు, మంత్రులు శాసనసభ సాగా గళమెత్తాలన్నారు. కార్యక్రమంలో లకుమల్ల రవీందర్, నందిపాటి గురవయ్య, ఇంజమూరి రాములు,లంకెపల్లి నాగార్జున,ఇంజమూరి రాజేష్, మిడటపల్లి శ్రీను పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో రైతు మృతి





హాలియా, మేజర్‌న్యూస్ : రామడుగు గ్రామంలో శుక్రవారం విద్యుత్ షాక్‌తో మరణించడం జరిగినది. వివరాల్లోకి వెళ్తే తండ్రి కొడుకులు పొలం దగ్గరకు వెళ్లి వరం మీద ఉన్న కంప చెట్టును తొలగించాలని వెళ్లి తొలగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కొట్టి యువ రైతు నిమ్మల ప్రభాకర్ రెడ్డి (23) మరణించటం జరిగింది. తన తండ్రి శ్రీనివాస్ రెడ్డి పిర్యాదు మేరకు ఎస్సై సతీష్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయటం జరుగుతుందని తెలియపరిచారు.

# పుట్టినరోజులు పురస్కరించుకొని అన్న ప్రసాద వితరణ

చౌటుప్పల్, మెజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలీటీ కేంద్రంలోని వలిగొండ రోడ్డు నందుగల శ్రి బాలాజి రామకృష్ణ దేవాలయంలొఅయప్ప దీక్ష మాలదరణ స్వాములకు ఉడుగు జ్యోతి-రమేష్ గౌడ్ దంపతుల కుమారుడు మనోజ్ కుమార్ గౌడ్, కోండూరు పద్మ సత్యనారాయణదంపతుల కుమారుడు భార్గవ్ పుట్టిన రోజులను పురస్కరించుకొని అయప్ప స్వాములకుఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద పోషకులు మాట్లాడుతూ..పుట్టిన రోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ అయప్ప స్వాములకు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ మున్సిపాల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్ తొర్పునూరు నర్సింహ గౌడ్, అశోక్ ,మహేష్, శ్రిను, మలేష్, నాగరాజు, గణేష్,శ్రీకాంత్.తదితర సన్నిదాన స్వాములు పాల్గోన్నారు.

# మెప్మా ఆర్పిల కనీస వేతనం 18 వేలు అందజేయాలి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో పేదరిక నిర్మూలన సంస్థ రిసోర్స్ పర్సన్‌ను ముందస్తుగా అరెస్టు చేసిన నాగార్జునసాగర్ పోలీసులు. శుక్రవారం నాడు హైదరాబాదులో నిర్వహిస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ల సమ్మె కారణంగా ముందస్తుగా నాగార్జున సాగర్ నందికొండ మునిసిపాలిటీ రిసోర్స్ పర్సన్ ను అరెస్టు చేయడం జరిగింది. అనంతరం రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పి) మాట్లాడుతూ గత ఎనిమిది నెలల నుండి జీతాలు అందడం లేదని , చాలి చాలని జీతాలతో బతుకుతున్నామని రిసోర్స్ పర్సన్ కనీస వేతనం 18,000 చేయాలని , ఉద్యోగ బీమా , ఆరోగ్య బీమా ఇవ్వాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల తో సమానంగా పనిచేస్తున్న మాకు మాత్రం జీతాలు పెంచడం లేదని ఎలక్షన్ సర్వే , కుటుంబ సమగ్ర సర్వే , ప్రజాపాలన , స్వచ్ఛభారత్ లాంటి రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాల వివిధ పథకాలలో ఇతర ఉద్యోగస్తుల తో పాటు మేము కూడా పనిచేస్తున్న మాకు మాత్రం చాలి చాలని జీతాలు అందజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గత ప్రభుత్వం 2000 రూపాయలు పెంచి మొత్తం నెలకు 6000 రూపాయలు అందిస్తున్నారని, బి.ఆర్. ఎస్ ప్రభుత్వం మెప్మా ఆర్పిలకు గౌరవ వేతనం ఇవ్వడంలో విఫలమైందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాకు జీతాలు పెంచి మా బ్రతుకులు మార్చాలని ఆశిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై సంపత్ గౌడ్, మెప్మా ఆర్పిలు అనంతలక్ష్మి, వరలక్ష్మి, రేణుక, రమణమ్మ, సింధు, లావణ్య, విశాలాక్షి, నాగమణి, హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై అవగాహన సమావేశం

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ డిప్యూటీ సీఈవో, మండల ప్రత్యేక అధికారి శిరీష మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 13,063 దరఖాస్తులు వచ్చాయని, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సర్వే కోసం వచ్చే అధికారులకు ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, దరఖాస్తుదారులు అందరు సహకరించాలని కోరారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశాల మేరకు ఈనెల 31 వరకు సర్వే పూర్తి చేయాలసి గ్రామ పంచాయతీలకు పంపాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీని దయాల్, ఎం పి ఓ ధారా శ్రీనివాస్, ఏవో రాజు, కార్యదర్శులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్లో పనిచేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలి

మునగాల, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ఎడమ కాలపై గల ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న సిబ్బందిని యధావిధిగా కొనసాగించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామ జయభారత్ లిఫ్ట్ ఇరిగేషన్ ఎల్ 30, 31 లిఫ్ట్ ఇరిగేషన్ రైతులకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 25 సంవత్సరాల నుండి ఎత్తిపోతల పథకాలలో పనిచేస్తున్న ఆపరేటర్లు లస్కర్లు, వాచ్ మెన్‌లు చాలి చాలని వేతనాలతో వేట్టి చాకిరి చేస్తూనా వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకుండా వారి స్థానంలో కొత్త వారిని తీసుకోవడం దారుణం అన్నారు. వారి కుటుంబాలు బజార్ పాలు అవుతాయని వారిని ప్రభుత్వం యధావిధిగా కొనసాగిస్తూ కనీస వేతనాన్ని అమలు చేయాలని వారికి ఎల్లవేళలా రైతులు అండగా ఉండి వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. లిఫ్టుల ద్వారా చివర భూములకు నీళ్లు అందించాలని కాలువలు, షట్టర్లు శిథిలావస్థలో ఉండి చివరి భూముల రైతాంగానికి నీళు వెళ్లటం లేదని వెంటనే వాటిని మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లిఫ్ట్ చైర్మన్ పోటు లక్ష్మయ్య, రైతులు వెంకటరామయ్య, అశోక్ కుమార్, వెంకన్న, సూర్యం, సాంబయ్య, రవి, రాజు, లింగయ్య, రాములు, సైదులు, ప్రసాదు, నారాయణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.